ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు

- ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్‌తో గులాబీ శ్రేణుల్లో జోష్
- తాండూరు నియోజకవర్గంలో మరింత ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

తాండూరు, నవంబర్ 23: తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారంలో వేగం పెంచింది. ప్రజాఆశీర్వాద సభ సక్సెస్‌తో బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది. గురువారం బషీరాబాద్ మండలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బ్యాండు, డప్పులతో హారతులిస్తూ ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెలోనూ బీఆర్ఎస్ ప్రచారం మరింత ఊపందుకున్నది. స్వచ్ఛందంగా ప్రజలు పార్టీలో చేరుతూ 'కారు' గుర్తుకు ఓటేసి అభివృద్ధి ప్రదాత రోహిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని చెబుతున్నారు.

సబ్బండ వర్ణాలు బీఆర్ఎస్‌కే మద్దతు..

తాండూరు నియోజకవర్గంలోని సబ్బండ వర్ణాల ప్రజలు బీఆర్ఎస్‌కే మద్దతు తెలుపుతున్నారు. స్వచ్ఛందంగా కుల సంఘాలు ప్రత్యేక సమావేశాలు పెట్టి రోహిత్‌రెడ్డికి జై కొడుతున్నారు. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంతో మళ్లీ రోహిత్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యే చేయడానికి ఎదురుచూస్తున్నారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేసే కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి స్వచ్ఛందంగా చేరుతున్నారు.

ముఖ్యంగా సీఎం కేసీఆర్ బుధవారం తాండూరులో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో తాండూరు రోహిత్‌రెడ్డి గొప్పతనాన్ని తెలపడంతో పాటు తాండూరులో రోహిత్‌రెడ్డి రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి భారీ మొత్తంలో నిధులు ఇస్తామని హామీ ఇవ్వడంతో తాండూరు ప్రజలు మరింత సంతోషం వ్యక్తం చేశారు.

అద్భుతంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో..

ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతంగా ఉండడంతో అందరూ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎకరానికి రూ.16వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్న బియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పెన్షన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు పథకాలను ప్రకటించడంతో అందరూ కారు గుర్తుకే ఓటేస్తామని ప్రకటిస్తున్నారు.

ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డికి హారతిస్తున్న మహిళ

బీఆర్ఎస్ ప్రచారంలో యువకుల డ్యాన్స్

28న గ్రామీణ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి

వరుసగా బ్యాంకులకు ప్రభుత్వ సెలవులు
శాసన సభ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొననున్న సిబ్బంది
లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు

వికారాబాద్, నవంబర్ 23 : శాసనసభ ఎన్నికలు, వరుసగా బ్యాంకులకు సెలవులు ఉన్నందున ఈనెల 28వ తేదీన మాత్రమే గ్రామీణ ఖాతాదారులు తమ లావాదేవీలను నిర్వహించుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు అధికారి రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా గ్రామీణ ప్రాంత బ్యాంకు సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నందున ఈనెల 29, 30తో పాటు 25, 26, 27 తేదీల్లో వరుసగా ప్రభుత్వ సెలవులు ఉన్నాయన్నారు. తమ లావాదేవీలను ఈనెల 28న నిర్వహించుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ సెలవు దినాలు తప్ప మిగతా అన్ని రోజుల్లో బ్యాంకులు యథా విధిగా పనిచేస్తాయని పేర్కొన్నారు. ఖాతాదారులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

VIVEKANANDA COLLEGE OF EDUCATION (B.Ed)
Approved by NCTE, Affiliated to P.U - MBNR.
Chattanpally, Shadnagar, Ranga Reddy (Dist)- 509 216.T.S.PH.NO:9441075189
E-Mail.Id:vkns.education@gmail.com **COLLEGE CODE: VKNS** Website: www.vivekanandaedu.in

B.Ed SPOT ADMISSIONS-2023

Applications are invited from the candidate Qualified in TS Ed.CET-2023 for the left over vacancies. **No of vacancy seats-31 (Not Allotted).** Candidate should attend for spot admission with all Original Certificates on **02-12-2023 at 11:00A.M.** at our college premises.

The following candidates Allotted by Convener TS Ed.CET- 2023 has not reported to the college till date he/she report to the college on or before **01-12-2023** by **4:00 p.m.** Otherwise his / her admission will be treated as cancelled.

Sl. No.	Rank	H.T. No.	Name	Methodology	REG	Caste	Gender	Alloted Category	Phase
1	8935	2335301016	KEREELI PRANAVI	BIO-SCI	OU	OC	F	REG_OPEN_OU_FEMALE	Spl.Round
2	16989	2335301759	ASMA JABEEN	BIO-SCI	OU	BC-E	F	REG_ST_OU_GEN	Spl.Round
3	18845	2325703069	KUKKALA THRIVENI	BIO-SCI	OU	SC	F	REG_SC_OU_FEMALE	Spl.Round
4	20021	2315302643	MARELLA ASHWINI	SOC-STU	OU	SC	F	REG_SC_OU_GEN	Spl.Round
5	20844	2335301272	N.BHUMIKA	SOC-STU	OU	BC-A	F	REG_BC-D_OU_FEMALE	Spl.Round

The vacant seats may be filled by the candidates of the concerned category as per their merit in TS Ed.CET-2023, as per guidelines prescribed by the convener, TS Ed.CET-2023.

SPOT ADMITTED CANDIDATES ARE NOT ELIGIBLE FOR SCHOLARSHIP.
Contact Numbers: 9866 958815, 9392639172 Sd/-
Date: PRINCIPAL

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా! మా క్లయింట్ శ్రీమతి చిట్నేని అనిత, భర్త: చిట్నేని మారుతీ రావు దిగువ షెడ్యూల్‌లో వివరించిన ఆస్తిని దాని చట్టబద్ధమైన యజమానులు: 1) శ్రీ కోట సురేందర్, తండ్రి. దశరథం, R/o. ఆమన్‌గల్ గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా, 2) శ్రీ రేజింతల శేఖర్, తండ్రి బాలీశ్వరయ్య, R/o. ఆమన్‌గల్ గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా, 3) శ్రీమతి రేజింతల లక్ష్మి, భర్త. రేజింతల శేఖర్, R/o. ఆమన్‌గల్ గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా మరియు 4) శ్రీ సభావత్ శంకర్, తండ్రి. సూర్య, R/o. కార్కాస్ తాండా, ఖానాపూర్, తలకొండపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా వారి నుండి కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు. ఒక వేళ ఎవరైనా వ్యక్తి/ వ్యక్తులు దిగువ షెడ్యూల్‌లో వివరించిన ఆస్తి లేదా దానిలోని ఏదేని భాగానికి సంబంధించి అమ్మకం, కన్వేయన్స్, అస్సైన్‌మెంట్, బదిలీ, మార్పిడి, బహుమతి, తనఖా, ధారణ హక్కు, లీజు, సబ్-లీజు, కౌలుదారీ, ట్రస్ట్, నిర్వహణ, వారసత్వం, స్వాధీనత, వాటా, లైసెన్స్ లేదా వివాదం, దావా, తీర్పు స్వభావంతో క్లెయిమ్, ఇతర నిరోధక ఒడంబడికలు, నిషేధ ఉత్తర్వు, తాకట్టు, ఛార్జ్, అటాచ్‌మెంట్, అభ్యర్థన, సేకరణ, అనుభోగహక్కు, తాకట్టు రుణభారాలు, నిర్ణీత లిఖిత పూర్వక హక్కు, లేదా ప్రథమ క్రయ హక్కు, లేదా ఏదేని అగ్రిమెంట్ క్రింద లేదా ఇతర పంపకం పథకం లేదా ఇతరత్రా క్లెయిమ్‌తో కలుపుకుని ఏదేని క్లెయిమ్, హక్కు, టైటిల్, అభ్యంతరం లేదా ఇతరత్రా ఏదైనా ప్రయోజనం కలిగి ఉంటే, వారు ఏవేని మద్దతునిచ్చు మెటీరియల్ డాక్యుమెంట్లతో తమ క్లెయిమ్/ అభ్యంతరాలను **ఈ ప్రచురణ తేదీ నుండి ఏడు (7) రోజులలోగా** దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. లేని యెడల నా క్లయింట్ షెడ్యూల్ ఆస్తిపై మూడవ పార్టీ క్లెయిమ్‌లు ఏమీ లేవని భావిస్తూ ప్రతిపాదిత కొనుగోలు లావాదేవీతో ముందుకు సాగుతారు. తరువాత అందిన ఏదేని క్లెయిమ్ లేదా అభ్యంతరాలకు నా క్లయింట్ బాధ్యులు కాజాలరు.

ఆస్తి షెడ్యూల్

క్ర.సం.	తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి (మం), ఖానాపూర్ (గ్రా) లో సర్వే నంబర్లు	విస్తీర్ణం
1	Sy. No.207ఆ/1అ	ఎ. 00-20 గుంటలు
2	Sy. No.207/ఈ2/1/1/2	ఎ. 00-20 గుంటలు
3	Sy. No.207ఈ2/1/2/4	ఎ. 00-10 గుంటలు
4	Sy.No.207ఇ/2అ/2	ఎ. 00-11 గుంటలు
5	Sy.No.207ఈ2/1/1/3	ఎ. 00-17 గుంటలు
6	Sy.No.207ఈ2/1/2/3/1	ఎ. 00-19 గుంటలు
7	Sy.No.206ఉ3/2/1/2	ఎ. 00-01 గుంటలు
8	Sy.No.206ఉ3/2/2/2	ఎ. 00-01 గుంటలు
9	Sy.No.207ఈ2/1/2/3/2	ఎ. 00-01 గుంటలు
10	Sy.No.208ఆ/1/2	ఎ. 00-01 గుంటలు
11	Sy.No.207ఈ2/1/2/2	ఎ. 00-07 గుంటలు
	మొత్తం విస్తీర్ణం	**ఎ.02-28 గుంటలు**

సం/- **బి. మురళీధర్ రావు,**
BMR లా ఆఫీసెస్
501, జ్యోతి ఫ్లోరా, ప్లాట్ నం. 240, బ్లాక్ -B, కాపూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్, తెలంగాణ - 500033, www.bmrlawoffices.com
మొబైల్: 9848055123, 8801183831, ఆఫీస్: 040-48503199
తేది: 24-11-2023, హైదరాబాద్.

కొత్తూరులో కాంగ్రెస్ ఖాళీ

- **రోజురోజుకూ పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్**
- **కొత్త లీడర్లు రావడంతో పాతవారి పరిస్థితి దయనీయం**
- **ఎక్కడ చూసినా ఆ ముగ్గురు లీడర్లకే ప్రాముఖ్యత**
- **పార్టీలో కష్టపడ్డవారికి స్థానంలేదని ఆవేదన**

కొత్తూరు, నవంబర్ 23 : కొత్తూరు మండలం, మున్సిపాలిటీలో కాంగ్రెస్ గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతున్నది. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరుతుందని భావించిన మండలంలోని ప్రజలు. అయితే ఆ ఊపు కేవలం వాపు మాత్రమే అని, అది బలం కాదని తెలిసి వచ్చింది. టీ పీసీపీ మెంబర్ కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో కొత్తూరు మండలం, మున్సిపాలిటీలో పరిస్థితులు తారుమారైపోయాయి.

నవీన్‌రెడ్డి చేరికతో బీఆర్ఎస్‌లో జోష్

జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నవీన్‌రడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో కొత్తూరు కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. ఉమ్మడి కొత్తూరు మండలంలో అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్‌లో చేర్చడంలో నవీన్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. ముఖ్యంగా నవీన్‌రెడ్డికి యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. దీంతో యువత మూకుమ్మడిగా బీఆర్ఎస్‌లో చేరుతున్నది. దీంతో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి దోహదం కానుండటంతో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మాత్రం దయనీయంగా మారనున్నది.

బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ ప్రచారానికి హాజరైన ప్రజలు

మున్సిపాలిటీలోనూ అదే పరిస్థితి..

మున్సిపల్ ఎన్నికలప్పుడు బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నేడు వెలవెలబోతున్నది. ముఖ్యంగా టీ పీసీపీ మెంబర్ కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనతో పాటు నలుగురు కౌన్సిలర్లు, మున్సిపాలిటీకి చెందిన చాలామంది నాయకులు, ఓ ఎంపీటీసీ బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి కొత్తూరు మున్సిపాలిటీలో నాయకుడే కరువయ్యాడు. కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలో బలమైన నాయకుడు లేకపోవడడంతో దాని పూర్వ వైభవాన్ని కోల్పోతున్నది. అంతే కాకుండా అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించి పార్టీలో చేరుతున్నారు.

దయనీయంగా పాతవారి పరిస్థితి

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో ఎక్కడ చూసినా ముందు వరుసలో వారే కనిపిస్తున్నారు. ఏ వేదికపై చూసినా పాతవారిని పక్కన పెడుతుండడంతో కాంగ్రెస్ నేతల్లో ఆందోళన మొదలైంది. దీంతో పదేండ్లుగా పార్టీకోసం కష్టపడుతున్నవారి పరిస్థితి గందరగోళంలో పడింది. ఎన్నో కష్టాలకు ఒడ్డి కాంగ్రెస్‌ను బతికించిన పాతవారిని పట్టించుకోవడడంలేదని వారు కుమిలిపోతున్నారు.

అంజన్న అభివృద్ధికి ఆకర్షితులవుతున్న మండల ప్రజలు

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మండలానికి చేసిన అభివృద్ధిని చూసిన ప్రజలు బీఆర్ఎస్ వైపు వస్తున్నారు. మండలంలో జరిగిన ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యేకు అపూర్వ ఆదరణ లభించింది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే కొత్తూరు మున్సిపాలిటీ, మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమంటున్నారు ప్రజలు.


సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సినీ నటి అనసూయ

షాద్‌నగర్‌లో సీఎంఆర్ షాపింగ్ మాల్

ప్రారంభించిన సినీనటి అనసూయ

షాద్‌నగర్, నవంబర్ 23 : షాద్‌నగర్ పట్టణంలోని జడ్చర్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రముఖ వస్త్ర దుకాణం సీఎంఆర్ షాపింగ్‌మాల్‌ను గురువారం సినీనటి అనసూయ ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ నగరానికి దీటుగా షాద్‌నగర్ పట్టణంలో షాపింగ్ మాల్స్ రావడం అభివృద్ధికి నిదర్శమన్నారు. ఈ సందర్భంగా సీఎంఆర్ ఫౌండర్, చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలకు అనువైన ధరలు, నచ్చిన డిజైన్లలో న్యూ మాడల్ పట్టు చీరలు, సూట్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు సీఎంఆర్‌లో షాపింగ్ చేసుకోవచ్చని తెలిపారు. సినీ నటి అనసూయను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, వ్యాపారులు పాల్గొన్నారు.